**MS – 127**

## II Semester B.A./B.Sc./B.Com./B.B.M./B.H.M./B.C.A./B.Sc.(FAD) Examination, May/June 2013
## (Freshers+Repeaters Scheme) (2009-10 and Onwards)
## TELUGU LANGUAGE (Paper – II)
## Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours　　　　　　　　　　　　　　　　　　　　Max. Marks : 100/90

***Instructions** :1) For **Freshers** Q.No. **1** to **8** for **100** marks (**2011–12** onwards).*
*2) For **Repeaters** Q.No. **1** to **7** only for **90** marks.*

I. క్రింది పద్యములలో **ఒకదానికి** భావము వ్రాయునది. **6**

1) అగ్రజువాక్యముల్ దలచి యర్జునుఁడప్పుడు వారితోడన
త్యుగ్రతదక్కి యెంతయు బ్రియోక్తుల నిట్లను "మీకు మాయెడన్
విగ్రహమేల ? నెయ్యమున విద్యుఁడు కౌరవరాజుఁ బార్థివ
ప్రాగ్రసరుండు ధర్మసుతు పన్పిది మీకునలంఘ్య మిత్తఱిన్"

2) ఎక్కడి వాఁడొ యక్షతనయేందు జయంత వసంత కంతులన్
ఒక్కఁదనంబునన్ గెలువఁజాలెడు వాఁడు మహీసురాన్వయం
బెక్కడ ? యీతనూవి భవమెక్కడ ? యేలని బంటుగా మరున్
డక్కఁగొనంగరాదె యకటా! నను వీఁడు పరిగ్రహించినన్.

II. ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలను వ్రాయునది. **(3×4=12)**

1) ఏ భారమును లేక యూరకుండ మనలనొంద జయుము.
2) నగర మార్గంబు జూపి పుణ్యమున బొమ్ము.
3) భూమి ఆకాశము అవి రెండు సాక్షి.
4) అది విజయశీలుర, విజయ మత్తుల కాలము.
5) వారి జీవితమే యొక యుత్కృష్టమైన కావ్యము.
6) కన్నీరు నించిన యోధుడు భారతంలో మరొక్కడు లేడు.

III. దుర్యోధనాదులు ఘోషయాత్రకు పోయిన విధము నెన్నునది. **14**

లేదా

గంగాగౌరి సంవాద క్రమమును వివరించునది.

P.T.O.

12

IV. గంధర్వులతో దుర్యోధనాదుల యుద్ధమును వర్ణించునది. 14

లేదా

ప్రవరాఖ్యుని గుణశీలముల నెన్నునది.

V. రాయల కాలము "స్పర్థలకాలము" చర్చించునది. 14

లేదా

భారతంలో కర్ణునకు జరిగిన అన్యాయములను వివరించునది.

VI. భారతములో కర్ణుని పాత్ర ప్రాధాన్యమును వివరించునది. 14

లేదా

'కావ్యము నీతి బాహ్యముగ నుండ నేరదు' వివరించునది.

VII. a) క్రింది వానిలోని **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయునది. **(3x3=9)**

1) మాయమ్మ 2) ఎక్కిడియూరు 3) విషంబువెట్టు
4) తెరువెద్ది 5) ఉదకాలు 6) అమ్మనుజుడు

b) క్రింది పద్యమునకు **గణవిభజన** చేసి, యతిని గుర్తించి, అది ఏ **పద్యపాదమో** తెలుపునది. 4

కటక చరత్కరేణు కర కంపిత సాలము శీతశైలమున్

c) క్రింది పద్యమునందలి **అలంకారమును** వివరించునది. 3

గంధర్వులు దెరలుట విని
గంధర్వ విభుండు క్రోధకలుషిత మతియై
గంధగజము చందమున మ
దాంధగతిం గవిసెఁ జిత్రసేనుండు.

**Note** :This question is to be answered by **2011-12** onwards candidates only.

VIII. ఈ క్రింది కవులు/రచయితలలో ఇద్దరిని పరిచయము గావించునది. **(2x5=10)**

1) ఎఱ్ఱాప్రగడ
2) శ్రీ. ఆర్. ఎస్. సుదర్శనం
3) దువ్వూరి రామిరెడ్డి.

---